ప్రజాశక్తి
శుక్రవారం 25 ఆగస్టు 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

జిల్లా అభివృద్ధికి సహకరించండి

జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతి నిధులు సహకరించాలని జడ్‌పి చైర్స్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కోరారు. పాత జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన స్థాయీ సంఘాల సమావేశాలు గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సమావేశాలలో విద్య, వైద్యం, గృహ నిర్మాణం, డిఆర్‌డిఎ, డ్వామా శాఖలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జడ్‌పి చైర్‌పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన అంశాల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు.

మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

జడ్‌పిటిసిల పట్ల అధికారులు ప్రోటోకాల్ పాటించాలన్నారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని జడ్‌పి సిఇఒ బి.జాలిరెడ్డిని ఆదేశించారు. 3వ స్థాయీ సంఘమైన వ్యవసాయ స్థాయీ సమావేశానికి జడ్‌పి వైస్ చైర్‌పర్సన్ ▶ 2లో

నవరత్నాలతో అర్హులందరికీ లబ్ధి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇంటింటికీ మంచి జరగాలనే ఉద్దేశంతో నవరత్నాలతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరవేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు. నవరత్నాలలో అర్హులై ఉండి ఏకారణం చేతనైనా సంక్షేమ పథకాలు అందని వారికి నగదు మంజూరు చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ పి



చెక్కు అందజేస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

రంజిత్ బాషా, మహిళా లబ్ధిదారు నాగరాజ పాల్గొని ముఖ్యమంత్రితో మాట్లాడారు. అనంతరం రాజ్యసభ సభ్యులు, జిల్లా కలెక్టర్, గుంటూరు జడ్‌పి చైర్ పర్సన్, శాసన ▶ 2లో

దొంగ ఓట్లపై రాజకీయ రాద్ధాంతం

- భారీగా ఫాం7 దాఖలు
- బిఎల్‌ఒలపై ఒత్తిడి చేస్తున్న పాలకపక్ష నేతలు
- నియోజకవర్గాల్లో ఇరు గ్రూపుల మధ్య పెరుగుతోన్న వైరం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఒంగోలులో 15వేల దొంగ ఓట్లు ఉన్నాయి. వాటి సంగతి తేల్చాలని అధికారులకు దండం పెట్టి కోరుతున్నాను. దమ్ముంటే ఏపార్టీఐనా ముందుకు వచ్చి వీటిని తీసేయండి.. రెండ్రోజుల క్రితం మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇవీ..

పర్చూరు నియోజకవర్గంలో భారీగా తమ ఓట్లు తీసేందుకు పాలకపక్ష నేతలు పావులు కదుపుతున్నారు.క్షేత్రస్థాయి అధికారులపైనా, సిబ్బందిపైనా వత్తిడి చేసి ఫామ్7ను భారీగా దరఖాస్తు చేసి వాటిని ఆమోదించాలని కోరుతున్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తేలేదు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హెచ్చరికలు ఇవీ..

పిసిపల్లిమండలంలో వైసిపి ఓట్లు ఎక్కువగా ఉన్న పోలింగ్ బూతుల్లో వెరిఫికేషన్ ఎలాంటి అభ్యంతరాలు లేకుండా చేశారు. టిడిపి ఓట్లు ఎక్కువగా ఉన్న ఓ బూతులో అబ్‌సెంట్‌కింద భారీగా ఓట్లు పెట్టారు. ఏకపక్షంగా వెరిఫికేషన్ సాగుతోంది. మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆరోపించారు. కలెక్టర్‌కు లేఖ కూడా రాశారు.

ప్రస్తుతం నియోజకవర్గాల్లో ఇదే చర్చ.దొంగ ఓట్ల పేరుతో జాబితాల నుంచి ఓటర్ల పేర్లను తీసేందుకు ఎవరికవారే పావులు కదుపుతున్నారు. వాస్తవానికి దొంగ ఓట్లను తీసేస్తే ఎవరికీ అభ్యంతరం లేదు. ఈపేరుతో పాలకపక్ష నేతలు ప్రతిపక్షాలకు చెందిన ఓట్లును తీసేస్తున్నారనే చర్చ సాగుతోంది. పర్చూరు నియోజకవర్గంలో ఇదే జరుగ తోందనే చర్చ ఉంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అన్ని చోట్లా ఇదే తంతు సాగుతోంది. టిడిపి గెలిచిన నియోజకవర్గాల్లో వైసిపి నేతలు ఎక్కువగా దృష్టిసారించారు. ఓట్లు తీసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇపుడు జిల్లాల్లోనే కాకుండా రాష్ట్రస్థాయిలోనూ నేతలు వీటిపైనే ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసు కుంటున్నారు. క్షేత్రస్థాయి వరకూ దొంగ ఓట్ల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. వాస్తవానికి తొలగించాల్సిన ఓట్లపై ఏం జరుగుతోంది? నిజంగానే వెరిఫికేషన్ చేసి తీసేస్తున్నారా?లేక ఏకపక్షంగా సాగుతోందా? అనేదీ స్పష్టత లేదు. దీనిపై అన్ని రాజకీయపార్టీలతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేయాలి. నిజంగా దొంగ ఓట్లుఉంటే తీసేయాలి. అందుకు అన్ని పార్టీలతో కమిటీలు వేయాలి. ఎన్నికల కమీషన్ నిబంధనలు ఏమి చెబుతున్నాయి ?అనేదీ చూడాలి. ఒక బూతులో తీసేయాల్సిన ఓట్లపై అన్ని గుర్తింపు పొందిన పార్టీల ఆమోదం తీసుకోవాల్సి ఉంది. అందుకు ▶ 2లో

నవరత్నాలతో అర్హులందరికీ లబ్ధి

(మొదటి పేజీ తరువాయి)

మండలి సభ్యులు, శాసనసభ సభ్యుల చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. నవరత్నాల కింద బాపట్ల జిల్లాలో 9,008 మందికి సంక్షేమ పథకాలు మంజూర్‌య్యాయని ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా కలెక్టరు పి. రంజిత్ బాషా తీసుకెళ్లారు. లబ్ధిదారులకు రూ.10.18 కోట్ల నగదు మంజూరయ్యిం దన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాలు గత నెలలో బాపట్లలో బాగా జరిగాయని కలెక్టరు వివరించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు జవాబుదారీ తనంతో పనిచేశారని తెలిపారు. 475 సచివాలయాలలో 4.76 లక్షల మందికి ధృవీకరణ పత్రాలను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. సగటున ఒక సచివాలయానికి ఒక వెయ్యి చొప్పున ప్రజలకు ధ్రువీకరణ పత్రాలు అందించామ న్నారు. ఆ సమయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అర్హులను గుర్తించే క్రమంలో వారి నుంచి ధృవీకరణ పత్రాలు, దరఖాస్తులను తీసుకున్నామ న్నారు. అలా తీసుకున్న దరఖాస్తుదారులందరికీ ఇప్పుడు సంక్షేమ పథకాలు మంజూరయ్యాయన్నారు. బాపట్లలో వేలాదిమంది లబ్ధి పొందారని సిఎంకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, జెడ్‌పి చైర్ పర్సన్ హెన్రీ క్రిస్టినా, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత, డిఆర్‌డిఎ పిడి బి అర్జున్‌రావు, డిఎల్‌డిఒలు రాజేష్, సువార్త, డిఆర్‌డిఏ అధికారులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

అనారోగ్యం కారణంగా వ్యక్తి మృతిచెందిన సంఘటన చెరుకుపల్లి మండలం గుళ్లపల్లి గ్రామంలో గురువారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. గుంటూరు గణేశ్వరరావు వీధికి చెందిన నరహరిశెట్టి కిశోర్(42) అనే వ్యక్తి చెరుకుపల్లి మండలం గుళ్లపల్లికి 8 నెలల క్రితం వచ్చాడు. ఒంటరిగా ఓ ఇంటిలో అద్దెకు ఉంటూ పెయింట్ పనిచేసుకొంటూ జీవిస్తున్నాడు. అయితే గురువారం అనారోగ్యంతో మతి చెందాడు. అతని కుటుంబం, బంధువుల వివరాలు తెలియ లేదని పోలీసులు తెలిపారు. సదరు శవం గూర్చి ఎవ్వరూ రాలేదు. దీనిపై గుళ్ళపల్లి విఆర్‌ఒ ఇచ్చిన రిపోర్ట్‌పై చెరుకుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి బంధువులు ఎవరైనా ఉంటే చెరుకుపల్లి పోలీసువారిని సంప్రదించాలని కోరారు.

దొంగ ఓట్లపై రాజకీయ రాద్ధాంతం

(మొదటి పేజీ తరువాయి)

తగ్గట్టుగానే అధికారులు వ్యవహరిస్తున్నారా? లేదా? అనేదీ చూడాలి. ఉన్నతాధికారులు ఈ విషయాన్ని పర్యవేక్షించాలి. ఐదేళ్లలో చనిపోయినవారి ఓట్లు తీసేయాల్సి ఉంది. ఇవి కూడా పూర్తిగా తొలగలేదు. రెండుచోట్ల ఓట్లు ఉన్నవారూ ఉన్నారు. పట్టణాల్లోనూ, గ్రామాల్లోనూ రెండు చోట్ల ఉన్న ఓట్లు చాలా ఉన్నాయి. ఇలాంటివి ప్రతి నియోజకవర్గంలో కనీసం 5వేలు వరకూ ఉంటాయని అంచనా. పట్టణాలున్న నియోజక వర్గాల్లోనే ఇలాంటివి ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో తక్కువగానే ఉన్నాయి. ఫామ్7 భారీగా వస్తున్నాయి. వీటిని ఏంచేయాలో తెలియక బిఎల్‌ఒలు తలలు పట్టుకుంటున్నారు. వచ్చిన ఫామ్‌లను వెంటనే వెరిఫికేషన్ చేయాలి. వారు అడ్రసుల్లో ఉన్నారా? లేరా? అనేదీ చూడాలి. వలస వెళితే స్థానికంగా రేషన్ కార్డులు, ఆధార్‌కార్డులు, అడ్రసులు, కరెంటు బిల్లులు ఉంటే వారి ఓట్లను కొనసాగించాలి. ఎన్నికల సమయాల్లో వచ్చి ఓటేసి వెళుతుంటారు. ఇవన్నీ పార్టీలకు తెలిసినవే. కొన్ని చోట్ల పాలకపక్ష నేతల వత్తిళ్లతో ఆబ్సెంట్ అని రాస్తున్నారని ప్రతి పక్షనేతలు ఆరోపిస్తున్నారు. అధికారులపై ఒత్తిడి చేసి ఓట్లు తొలగించేందుకు వైసిపి నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారని టిడిపి నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు కూడా వెళ్లాయి. అయితే ఎన్నికల కమీషన్ నుంచి ఎలాంటి చర్యలు వస్తాయోనన్న భయంతో బిఎల్‌ఒలు, రెవెన్యూ అధికారులు ఫామ్7లను ఎక్కువ చోట్ల ఆమోదించడం లేదు.ఏ నిర్ణయం తీసుకోకుండా పక్కనబెట్టారని సమాచారం. దీనిపై వైసిపి నేతలు గుర్రుగా ఉన్నారు. ఇప్పటికే అనంతపురం జడ్‌పి సిఇఒను సస్పెండ్ చేశారు. గతంలోనూ ఇక్కడ ఆర్‌డిఒ సస్పెండయ్యారు. ఇవన్నీ అధికారుల్లోనూ ఆందోళన కలిగిస్తున్నాయి.పార్టీల ఒత్తిళ్లకు లొంగి అక్రమాలకు పాల్పడితే రేపు ఇరుక్కునేది మనమేననే ఆందోళన అధికారుల్లో కనిపిస్తోంది. ఒక వైపు వత్తిళ్లు..మరో వైపు ఫిర్యాదులతో తట్టుకోలేక అధికారులు సతమత మవుతున్నారు. జాబితాలు సిద్ధమయ్యాక పార్టీలకు అందించాల్సి ఉంది. అప్పుడుగానీ ఎంత మంది ఓట్లు ఉన్నాయి?ఎంత మందికి పోయాయి? దొంగ ఓట్లు ఎన్ని ఉన్నాయనేదీ తేలనుంది. ఓటర్లపైనే ఇపుడు నియోజక వర్గాల్లో ప్రధాన పార్టీల నడుమ ప్రచ్ఛన్నయుద్ధం సాగుతోంది.

జిల్లా అభివృద్ధికి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

యన్నాబత్తిన అరుణ, 5వ కమిటీకి మారెడ్డి అరుణ, 6వ కమిటీకి జడ్‌పి వైస్ ఛైర్‌పర్సన్ చుండి సుజ్ఞానమ్మ అధ్యక్షత వహించారు. సభ్యులకు పంపబడిన అజెండా ప్రకారం ముందుగా 2 వ స్థాయీ సంఘం గ్రామీణాభివృద్ధి శాఖ పై, 1, 7 స్థాయీ సంఘాలైన పనులు మరియు ఆర్థిక విషయాల పై సమీక్షించారు. చీమకుర్తి జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్‌సి కంపోనెంట్ లోని ప్రాజెక్ట్ వివరాలు తెలియజేస్తే తాము ప్రజలకు వివరి స్తామన్నారు. వ్యక్తిగత రుణాలు డిఆర్‌డిఎకు ఇచ్చారని, ఈ పథకం పేరు కూడా తెలియదన్నారు. డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రవికుమార్ మాట్లాడుతూ ప్రతి పథకం గురించి ఎపిఎంలు జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలకు తెలియజేశామన్నారు. కనిగిరి జడ్‌పిటిసి మాట్లాడుతూ సొంత స్థలం ఉన్న వారు ఇల్లు కట్టుకోవటానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. హౌసింగ్ పీడీ ఈమని పేరయ్య మాట్లాడుతూ ఉడా పరిధిలో కనిగిరి లేదని, తొలి ప్రాధాన్యతలో జగనన్న ఇల్లు కట్టుకొనే వారికి ఇస్తున్నారని తెలియజేశారు. త్రిపురాంతకం జడ్‌పిటిసి మాకం జాన్‌పాల్ మాట్లాడుచూ ఇళ్ల స్థలం ఒకరి పేరు, ఇల్లు మరొకరి పేరుతో ఉందని, పక్క పక్క ఇళ్లు తారు మారు అయ్యాయని వాటిని సరి చేయాలని కోరారు. నలభై లక్షలు ఖర్చు చేసి శ్మశానవాటిక దగ్గర లే అవుట్ వేసారని, మంత్రి చెప్పినా ఆర్‌డిఒ తహశీల్దార్ అక్కడే స్థలాలు ఇచ్చారన్నారు. ఈ భూమి నివాస యోగ్యం కాదని, సచివాలయం ఉద్యోగులు రెగ్యులర్ అయినా ఈ విషయమై సమాచారం ఇవ్వటం లేదని తెలిపారు. స్పందించిన జడ్‌పి ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఉద్యోగులు, కింది స్థాయి సిబ్బంది సమాచారం ఇచ్చేలా చూడాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జడ్‌పి సిఇఒ బి.జాలిరెడ్డి, డిఆర్‌డిఏ పీడీ టి.రవికుమార్, డ్వామా పీడీ కె.శీనారెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి సుబ్బారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, హౌసింగ్ పీడీ పేరయ్య, జడ్‌పిటిసిలు, ఎంపిడిఒలు, ఎపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ వేడుకలు

కొమరోలు: స్థానిక ఎస్‌బిఎస్ఆర్ఎం పాఠశాలలో చంద్రయాన్ -3 విజయోత్సవ వేడుకలు గురువారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, రేవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ Deputy Rigistrar of Chits Ongole.

A.R.C. NO: 27/2023

CCKR. Chits &Finance (P) LTD.... Ongole (వాది తరపున Asst Manager, Y Ramana Reddy). .... వాది.

వర్సెస్

Malladi Srinivasulu & 2 Others..ప్రతివాదులు

దావా సమన్లు

To
Opp
1)Malladi Srinivasulu
S/O Guravaiah ,R/o H. NO 9-1,Padamati Bazar , Yerragonda Palam (Po & M) Prakasam (District).

పై నంబరు దావా యందు నీకు Chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున Chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 15-09-2023 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి Chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియ జేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.

వాయిదాతేది :15.09.2023

Order by:
Deputy Registrar of Chits Ongole

దస్తావేజులు పోయినవి.

ప్రకాశం జిల్లా, ఒంగోలు మండలం, ఒంగోలు పట్టణము కు చెందిన కొల్లా నాగేశ్వరరావు (లేటు) తండ్రి పుల్లయ్య గారికి చెందిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ దస్తావేజులు పోయినవి. ఒంగోలు మునిసిపాలిటీలో చేరిన ఒంగోలు గ్రామ సర్వే నెంబర్ 137/2 బి ప్లాను దాఖల ప్లాటు నెం. 32 దస్తావేజు నెం 9066/2007 తో రిజిస్టర్ కాబడిన ఈ ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. 15 రోజుల క్రితం ఒంగోలు కోర్టు సెంటర్ లో జెరాక్స్ తీపించుకొని బండి మీద ఇంటికి వెళ్లి చూచుకుంటే ఒరిజినల్ దస్తావేజులు లేవు వెతకి చూసిన ప్రయోజనం లేకపోయింది. కావున దొరికిన వారు క్రింది చిరునామా కు తెలియజేయగలరు.

ఇట్లు
కొల్లా నాగేశ్వరరావు,తండ్రి పుల్లయ్య,
సుందరయ్యభవన్‌రోడ్డు, భారతి నర్సింగ్ హోమ్,
ఒంగోలు,ప్రకాశం జిల్లా
సెల్ : 9866905284

మహారాజశ్రీ Deputy Rigistrar of Chits, Ongole

A.R.C. NO 34/2023

CCKR. Chits & Finance (P) LTD....
Ongole (వాది తరపున) Asst Manager,
Y. Ramana Reddy) ..... వాది

వర్సెస్

Kusumala Lakshmi Prasanna & 4 Others .... ప్రతివాదులు.

దావా సమన్లు

To,
Opp1) Kusumala Lakshmi Prasanna W/o Mahanandi, Pro. Hotal Mirapakaya, Near Y.S.R .Statue, Nandyala Road,Giddaluru (Po&Md) Prakasam (District).
OPP 5) Kusumala Mahanandi S/o Dharma Raju ,Pro Hotel Mirapakaya, Near Y.S.R Statue, Nandyala Road Giddalur (Post &Mandal) Prakasam (District).

పై నంబరు దావా యందు నీకు Chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చిన ఇచ్చినారు. కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 15 .09.2023 నకు వాయిదా అయి ఉన్నది. కనుక ఆ రోజు ఉదయం .10:30 కి మీరు స్వయంగా వచ్చి Chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియ జేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.

వాయిదాతేది : 15.09.2023

Order by:
Deputy Registrar of Chits Ongole

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA NO :22/2023

ఇన్

OS NO : 5/2023

పోలినేని చలపతిరావు .... వాది /పిటిషనర్

మరియు

1)మాచవరపు ధర్మారావు,
తండ్రి వెంకటేశ్వర్లు,
2) మాచవరపు వెంకటేశ్వర్లు
తండ్రి ఆదిశేషయ్య
పై ఇరువురునివాసం కరవాది గ్రామం, ఒంగోలు రూరల్ మండలం, ప్రకాశం జిల్లా.... ప్రతి వాదులు
ప్రతివాదులుకు నోటీసు

పై దావాలో వాది ప్రతివాదులపై విక్రయ ఖరారు అగ్రిమెంటు పై specitic performance దావా వేసి ఉన్నారు, ఈ దావాలో IA NO: 22/2023 లో ప్రతివాదులు దావా షెడ్యూలు భూమి అమ్మకుండా మధ్యంతర ఉత్తర్వులనువేసి ఉన్నారు IA NO: 22/2023 లో కోర్టు వారు ప్రతివాదులకు నోటీసు ఆర్డర్ చేసి ఉన్నారు. కావున ఈ దావా నందు ప్రతివాదులు /రెస్పాండెంట్స్ స్వయంగా గాని లాయర్ గారి ద్వారా గాని తేది 05-09-2023 న ఉదయం 10:30కి పై కోర్టు వారి ఎదుట స్వయంగా హాజరు అయ్యి సంజాయిషీ తెలుపుకొనగలరు అట్లు కానిచో మీ పరోక్షమున కేసు విచారణ జరుగునని తెలియ పరచడమైనది.

వాయిదా తేది 05.09.2023

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
గోనుగుంట్ల శ్రీకాంత్
న్యాయవాది ఒంగోలు
Cell:9885168967, 9390636465

మహారాజశ్రీ Deputy Rigistrar of Chits Ongole

A.R.C. NO : 31/2023

CCKR. Chits & Finance (P) LTD....
Ongole (వాది తరపున Asst Manager-
Y Ramana Reddy) ..... వాది

వర్సెస్

Illuri Rajendra & 3 Others .... ప్రతివాదులు

దావా సమన్లు

To,
Opp1) Illuri Rajendra S/o Devadanam' Private Teacher,Sri Sharvani Vidyanikethan Garre Vari Street,Giddaluru (Po&Md) Prakasam (District).
OPP2) Dasari Anand Kumar S/o Sudarsana Rao, Police Constable ID No 3675, Cumbum Police Station , Cumbum (Post & Mandal)Prakasam (District)
Opp 4) Gangavarapu Venkata Reddy S/o Venkateswara Reddy, Police Constable ,ID No- 3812, Yerragonda palam , Police Station, Yerragonda palam (PO&M)Prakasam (District).

పై నంబరు దావా యందు నీకు Chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున Chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చిన ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 15 .09.2023 నకు వాయిదా అయి ఉన్నది .కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి Chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియ జేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.

వాయిదాతేది :15.09.2023

Order by:
Deputy Registrar of Chits Ongole

MARKAPUR MUNICIPALITY

e-procurement tender notice Roc. No. 76-2022-E1, Dt: 24-08-2-23)

NIT. No. 80/2023-24 TO 89/2023-24 (Ten Works only)

GGMP Funds (2022-23) & General Funds- Rs. 44.50 Lakhs

Further details can be seen at 'e' procurement Market place in www.apeprocurement.govt.in officer inviting bids Commissioner, Markapur Municipality, Markapur, Andhra Pradesh.

Ph: 9704111535.

Sd/- xxxxxxxxxx
Commissioner
Markapur Municipality

Dr. Samuel George Institute of Engineering & Technology
Approved By AICTE, New Delhi & Affiliated to JNTUK, KAKINADA.
An ISO 9000 : 2001 Certified Institution
MARKAPUR

Phone : +918596-200064 (Off)
Mobile : 9618257287, 9849332122
Fax : +918596-223127
Website : www.drsgit.ac.in
e-mail : sgit.principal@gmail.com
drsgit_35@yahoo.co.in
College Code : 35

ADMISSION NOTIFICATION
AP-EAPCET-2023-24 ADMISSIONS
B.Tech –B Category (NON-NRI) and unfilled NRI quota Seats (Converted to Non-NRI) (Management Quta)
(A Non Minority Institution)

pplications are invited from eligible candidates for admissions in to 1st year B-Tech Course for the Academic year 2023-24

UG	B.Tech					
Course	CIVIL	EEE	ME	ECE	CSE	AI&ML
Intake	30	30	30	90	180	60
B-Category NRI (15%) Non-NRI 15%	09	09	09	27	54	18

pplications can be downloaded from the college website www.drsgit.ac.in or can be obtained from the college office on all working days. The closing date for submission of filled in application along with copies of relevant certifications in the college office is on or before 06-09-2023. The eligibility and admissions will be as per APSCHE guidelines. For futher details contact: 9440242501, 9441088184,

Sd/
SECRETARY

అర్హులందరికీ 'సంక్షేమ' లబ్ధి

- ఇన్‌ఛార్జి కలెక్టర్ కె శ్రీనివాసులు - రూ.27,41, కోట్ల ఆర్థిక ప్రయోజనం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. నవరత్నాలు-ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమంలో భాగంగా అర్హత ఉన్నా ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల ప్రయోజనం పొందలేని వారిని గుర్తించి లబ్ధిదారులకు వాటిని అందిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి ఇన్‌ఛార్జి కలెక్టర్ కె. శ్రీవాసులు, ట్రైనీ కలెక్టర్ శౌర్య పటేల్, మత్స్య కార్పొరేషన్ డైరెక్టర్ సుమతి, ఒడా చైర్‌పర్సన్ సింగ రాజు మీనా కుమారి, ఎపి రాష్ట్ర టైలర్స్ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్ పర్సన్ షేక్ సుబాన్‌బీ ఈ

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీనివాసులు

కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు బ్యాంకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ఉన్నప్పటికీ 2022 డిసెంబరు నుంచి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందని వారిని గుర్తించి ఆయా పథకాల ద్వారా వారికి ప్రయోజనం కల్పించడంపై దృష్టి పెట్టామన్నారు. జిల్లాలో 27,450 మంది లబ్ధిదారులకు రూ.27,41,27,968 ఆర్థిక ప్రయోజనం దక్కినట్లు తెలిపారు. జగనన్న అమ్మ ఒడి, జగనన్న చేదోడు, వైఎస్ఆర్ ఈబిసి నేస్తం, వైఎస్ఆర్ మత్స్యకార భరోసా, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, రైతన్నలకు ఇన్ పుట్ సబ్సిడీ, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు, వైఎస్ఆర్ ఆసరా పథకాలలో మిగిలిపోయిన అర్హులకు ఈ మేరకు ఆర్థిక ప్రయోజనం కల్పించినట్లు వివరించారు. ఈ పథకాల ద్వారా కలిగిన ఆర్థిక ప్రయోజనాన్ని మెరుగైన జీవనోపాధి కోసం వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, బీసీ కార్పొరేషన్ ఇడి వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఎ, మెప్మా పీడీ టి రవికుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి ఉషారాణి, మత్స్య శాఖ ఏడీ ఉషా కిరణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించి.. విచక్షణా రహితంగా దాడి

- యువకుడి పరిస్థితి విషమం.. ఒంగోలు రిమ్స్‌కు తరలింపు
- భయాందోళనకు గురైన స్థానికులు

ప్రజాశక్తి-చీరాల

పట్టపగలే అందరూ చూస్తుండగా ఓ వ్యక్తి, అతని అనుచరులు వీరంగం సష్టించారు. ఓ దళిత యువకుడిని కులం పేరుతో దూషించి విచక్షణ రహితంగా రాడ్డుతో మొహంపై మోదారు. స్థానికులను సైతం భయభ్రాంతులకు గురిచేస్తూ యువకుడిని చంపబోయిన ఘటన గురువారం చీరాల మండలం స్వర్ణ గేటు వద్ద జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని చర్చి కాంపౌండ్ సమీపంలో నివసిస్తున్న బెజ్జం క్రాంతికుమార్ ఓ సంస్థలో డెలివరీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే తన స్నేహితుడైన ఆటోడ్రైవర్ ముద్దల బజారుకు చెందిన బత్తుల ఆంజనేయులు కలిసి స్థానిక స్వర్ణగేటు దగ్గర ఆటో వద్ద ఉన్నారు. ఆ సమయంలో అదే ప్రాంతానికి చెందిన మణికంఠ, మరికొందరు కలిసి అకారణంగా క్రాంతిని కులం పేరుతో దూషించి గొడవపెట్టుకున్నారు. విచక్షణా

దుండగుల చేతిలో తీవ్రంగా గాయపడిన క్రాంతి కుమార్

రహితంగా దాడిచేసి చంపబోయారు. అడ్డం వచ్చిన స్నేహితుడిని, స్థానికులను బెదిరించారు. రక్తపు మడుగులో పడిఉన్న క్రాంతిని అతడి స్నేహితుడు ఆంజనేయులు స్థానికుల సాయంతో తన ఆటోలో చీరాల ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రాథమిక చికిత్స చేసిన వైద్యులు అతని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం క్రాంతిని ఒంగోలు రిమ్స్‌కు 108 వాహనం ద్వారా తరలించారు.

విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-బాపట్ల: ఇస్రో పంపిన వ్యోమ నౌక చంద్రయాన్-3 జాబిల్లి దక్షిణ ధ్రువం మీద అడుగు పెట్టి భారత్ ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా విభాగం ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు గురువారం బాపట్ల పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి బాపట్ల పాత బస్టాండ్ వరకు విద్యార్థుల ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ ఐ హరిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కే కృష్ణకుమారి, జి కళ్యాణి పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి రూ.లక్ష సాయం

ప్రజాశక్తి-పిసిపల్లి

ప్రజాశక్తి వార్తకు స్పందించి కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి సుమారు లక్ష మేర దాతలు ఆర్థిక సాయం అందించారు. ఈ నెల 7వ తేదీన ప్రజాశక్తి దినపత్రికలో 'కబళిస్తున్న కిడ్నీ వ్యాధి' అనే పేరుతో వార్త ప్రచురించారు. ఇందులో పిసిపల్లి మండల చేతిపంపు మెకానిక్ కుమారుడు సిహెచ్ చంద్రకాంత్ రెండు కిడ్నీలు చెడిపోయాయని, కిడ్నీలు మార్చేందుకు సుమారు రూ.35 లక్షల మేర ఖర్చు వస్తుందని, దాతల సాయం కోసం ఎదురు చూస్తున్నట్లు ప్రజాశక్తిలో ప్రచురితమైంది. ఇది ప్రకాశం, బాపట్ల జిల్లాలతోపాటు వాట్సాప్ లాంటి సోషల్ మీడియా ద్వారా నెల్లూరు జిల్లాతోపాటు రాష్ట్రంలోని అనేక జిల్లాలకు చేరింది. స్పందించిన దాతలు సుమారు రూ.లక్ష మేర సహకారం అందించినట్లు బోర్ మెకానిక్ వెంకటేశ్వర్లు తెలిపారు. అదే విధంగా పిసిపల్లి మండల వేపగుంపల్లికి చెందిన పవని రమేష్ కందుకూరు మండలంలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా సమాచారం తెలుసుకున్న ఉపాధ్యాయుడు రమేష్ రూ.2 వేల సాయం అందించారు. అంతే కాకుండా వారి స్నేహితుల ద్వారా కూడా మరికొంత ఆర్థిక సాయాన్ని అందించారు. భవిష్యత్తులో కూడా మరికొంత సహాయం అందిస్తానని ప్రజాశక్తికి తెలిపారు. పేదల పక్షాల వార్తలు ప్రచురిస్తున్న ప్రజాశక్తికి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కె శ్రీనివాసరెడ్డి కొంత సాయం అందించి, తన పరిచయస్తుల ద్వారా మరికొంత సాయం అందించేలా కృషి చేశారు. తమను ఆదుకున్న సాయం అందించిన దాతలకు బోర్ మెకానిక్ వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దాతలు అందించిన సాయం కిడ్నీ మార్పిడిలోపు కొంత ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు.

ప్రజాశక్తి
కథనానికి
స్పందన

కబళిస్తున్న కిడ్నీ వ్యాధి

- కుమారుడికి రెండు కిడ్నీలూ మార్చాల్సిన పరిస్థితి..
- తండ్రి చిరుద్యోగి కావడంతో అందని ఉచిత వైద్యం
- దాతల సాయం కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి-పిసిపల్లి

ఆ తండ్రి కొడుకులిద్దరూ వ్యాధుల బారిన పడ్డారు. కొడుకు కిడ్నీ వ్యాధితో బాధ పడుతుండగా తండ్రి బిపి, షుగర్ లాంటి పలు వ్యాధులతో బాధపడుతున్నారు. 37 సంవత్సరాలుగా చిన్నపాటి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నా ఎదుగూ బొదుగూ లేని జీవితం. సాయం అందించకపోతే తన బిడ్డ దక్కడనే బాధ ఓ వైపు వెంటాడుతోంది. మరోవైపు తాను కూడా నాలుగు రకాల జబ్బులతో అల్లాడుతూ బాధను దిగమింగుతూ కాలం గడుపుతున్నాడు. బాధితుల వివరాల ప్రకారం.. కనిగిరిలో నివాసముంటున్న సిహెచ్ వెంకటేశ్వర్లు పిసిపల్లి మండలంలో ఆర్‌డబ్ల్యుఎస్ శాఖలో పంపు మెకానిక్‌గా పని చేస్తున్నాడు. వెంకటేశ్వర్లు 15 సంవత్సరాలుగా బిపి, షుగర్ వ్యాధులతో బాధపడుతున్నాడు. బోరు మెకానిక్ కావడంతో రెండు సంవత్సరాల నుంచి వెన్నుపూస దెబ్బతిన్నది. వీటికి తోడు నాలుగు నెలల నుంచి గుండె జబ్బు కూడా తోడైంది. 1986లో రూ.300 నెల జీతంతో కాంట్రాక్టు పద్ధతిపై టైమ్‌స్కేల్ పద్ధతిలో బోరు మెకానిక్‌గా చేరారు. ప్రస్తుతం వెంకటేశ్వర్లుకు రూ.33 వేలు వేతనం. ఇంతకుమించి ఎలాంటి ప్రభుత్వ సౌకర్యాలూ లేవు. వెంకటేశ్వర్లుకు ఇద్దరు కుమారులు. బిటెక్ వరకూ చదువుకున్న చిన్నకుమారుడు చంద్రకాంత్ ఆరు నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. రెండు నెలల క్రితం డాక్టర్ వద్దకు తీసుకెళ్లగా రెండు కిడ్నీలు చెడిపోయాయన్న విషయం బయటపడింది.

చంద్రకాంత్ (ఫైల్)

అవసరమవుతాయని వైద్యులు తెలిపారు. ఈ వార్తతో వెంకటేశ్వర్లుపై పిడుగుపడినట్లైంది. తన జబ్బులకే జీతం సరిపోక అప్పులు చేశాడు. కొడుకు జబ్బు తెలియడంతో దిక్కుతోచని స్థితిలో ఉండి దాతల కోసం ఎదురు చూస్తున్నాడు. కొడుకు ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో ఉన్నారు. ఒకవైపు అనారోగ్యం, మరోవైపు డ్యూటీ చేయడం మూలంగా రోజురోజుకూ ఆరోగ్యం క్షీణిస్తోంది. కొడుకును బతికించు కోవాలనే తపన ఉంది. వెంకటేశ్వర్లుకు పిసిపల్లి మండలంతోపాటు కనిగిరి పరిసర ప్రాంతాల్లో మంచి కళాకారుడనే గుర్తింపు కూడా ఉంది. కనిగిరి ప్రాంతంలో జానపద, పౌరాణిక నాటకాల్లో నటిస్తూ ఆయా పాత్రలకు జీవం పోసేవాడు. కుమారుడు కిడ్నీ వ్యాధి విషయం తెలియడంతో కుటుంబం మొత్తం దిగాలుపడింది. తన ఉద్యోగ జీవితకాలంలో మిగిలించిందేమీ లేదు. వేసవి కాలంలో బోర్లు రిపేర్లు చేసే సమయంలో కూడా ఆరోగ్యం దెబ్బతింది. ఈ విధంగా చేతిపంపులు మరమ్మతులు చేస్తూ తాను అనారోగ్యంపాలు కావడంతో తన కుమారుడు దీనావస్థను చూసి మనోవేదన చెందుతున్నారు. తనకు రూ.33 వేలు జీతం వస్తున్నందున ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం కాని, ఉచిత వైద్యం కాని అందడం లేదని ఆవేదన చెందుతున్నాడు. దొరికిన చోటల్లా అప్పులు చేసినప్పటికీ మాత్రలకు కూడా సరిపోవడం లేదని ఆందోళన చెందుతున్నాడు. తన కుమారుడికి తక్షణమే కిడ్నీలు మార్చాలని వైద్యులు హెచ్చరించినప్పటికీ డబ్బులు దొరకక చేయించలేదని ఆవేదనగా తెలిపాడు. ఎవరైనా దాతలు సాయం చేయాలని కోరుతున్నాడు. తన సెల్: 9542941711 నెంబర్‌కు ఆర్థిక సాయం చేసి తమ బిడ్డ ప్రాణాలను కాపాడాలని వెంకటేశ్వర్లు

గతంలో ప్రజాశక్తి రాసిన కథనం

దూరప్రాంత ప్రజలకు ఉపయోగకరం..

రక్షక్ వన భోజనశాల

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఉన్న పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకరంగా వుండే విధంగా నిర్మించిన రక్షక్ వన భోజనశాల (వెల్ఫేయిర్ క్యాంటీన్)ను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఇతర పోలీస్ అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద రక్షక్ వన భోజనశాలను ప్రారంభించారు. జిల్లా కేంద్రం అయినందున పోలీసు ప్రధాన కార్యాలయానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు, పోలీస్ సిబ్బంది ఉద్యోగ అవసరాల నిమిత్తం, వ్యక్తిగత పనుల మీద ఎక్కువ సంఖ్యలో వస్తుంటారన్నారని, వీరికి ఏదైనా అల్పాహారం, భోజనాలు అవసరమైతే సరైన సదుపాయం లేకపోవడంతో పట్టణంలోకి వెళ్లి రావలసి వస్తున్నందున ఇబ్బంది పడుతున్నారన్నారు. ముఖ్యంగా

రక్షక్ వన భోజనశాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

వయసు పైబడినవారు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి సమస్యను పరిష్కరించేందుకు రుచికరమైన అల్పాహారం, భోజనం తక్కువ ధరకు అందించేందుకు బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భోజనశాలను ఏర్పాటు చేసి ప్రారంభించినట్లు తెలిపారు. ఇది పూర్తిగా పోలీస్ వెల్ఫేర్ కింద నడపబడుతోందన్నారు. కలెక్టర్ కార్యాలయానికి, జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి మహేష్, ఏఓ ఎంఎఫ్ రహమాన్, ఏఆర్ డిఎస్‌పి ఎండిహెచ్ ప్రేమ్ కుమార్, బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్‌పిలు టి వెంకటేశ్వర్లు, ఎస్ ప్రసాద్‌రావు, టి మురళీకృష్ణ, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీ ఏవి రమణ, డిఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఎ శ్రీనివాస్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ పి బాల మురళీకృష్ణ, వెల్ఫేర్ ఆర్ఐ బి శ్రీకాంత్ నాయక్, అడ్మిన్ ఆర్ఐ ఎల్ మన్మథరావు, జిల్లాలోని ఇన్‌స్పెక్టర్స్, పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓలు, డిపిఓ అధికారులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం పట్టణంలోని డాల్ సాబ్ వీధికి చెందిన మొగల్ ఖాదర్ బాషా అనే యువకుడు ఉరేసుకుని మృతి చెందాడు. బుధవారం సాయంత్రం సమయంలో ఈ సంఘటన చోటు చేసుకోగా అతడిని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే అప్పటికే అతను మృతి చెందినట్లు సమాచారం. ఖాదర్ బాషా భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తుంటాడు. ఖాదర్‌బాషా నిత్యం మద్యం సేవించి వచ్చి ఇంట్లో గొడవపడే వాడని సమాచారం. మృతుడికి భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు. కంభం ఎస్ఐ నాగమల్లేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-కొమరోలు

మండల పరిధిలోని బెడుసుపల్లి గ్రామంలో కుటుంబ కలహాల నేపథ్యంలో కళావతి(40) అనే మహిళ గురువారం ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆమె మతదేహాన్ని కొమరోలు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ సుబ్బరాజు పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-కారంచేడు

కొమ్మమూరు కాలువలో గురువారం ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకువచ్చింది. స్థానికుల సమాచారంతో ఎస్ఐ జి శ్రీనివాసరావు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీయించారు. శవ పంచనామా చేశారు. మృతుడిని గుర్తించడానికి ఎటువంటి ఆనవాళ్లు లేవని తెలిపారు. కాలువ ఉధృతికి ఎగువభాగం నుంచి మృతదేహం కొట్టుకువచ్చినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-వేటపాలెం, చిన్నగంజాం

చిన్నగంజాం మండలంలోని మూలగానివారిపాలెం గ్రామ శివారులో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. పేకాటాడుతున్న ఆరుగురు జూదరులను అరెస్టు చేసినట్లు చిన్నగంజాం ఎస్ఐ కే సురేష్ తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై ప్రత్యేకంగా దృష్టి ఉంటుందని అన్నారు. పేకాట, అక్రమ మద్యం, అక్రమ ఇసుక రవాణా తదితర నేరాలు చేసేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బాపట్ల

రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బాపట్ల కొత్త బస్టాండ్ వద్ద చీలు రోడ్ సెంటర్లో గురువారం జరిగింది. పట్టణ ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రం పాట్నాకు చెందిన అభుజేష్ మంజేష్(42) బాపట్లలో జరుగుతున్న మూడో లైన్ రైల్వే పనులు చేస్తున్నాడు. రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని అక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-దొనకొండ: ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కొచ్చెర్లకోట గ్రామంలో గురువారం జరిగింది. ఎస్ఐ సైదుబాబు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన వినుకొండ నాగరాజు(33) కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా మనస్తాపానికి గురై ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరేసుకొని ఆత్యహత్య చేసుకొని మృతిచెందాడు. నాగరాజుకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. తండ్రి గాలెయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదుబాబు తెలిపారు.

నేటి తరానికి రామయ్య జీవితం ఆదర్శం

వర్ధంతి సభలో వక్తలు
బొమ్మల రామయ్య పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి- మద్దిపాడు

నేటి తరానికి రామయ్య జీవితం ఆదర్శం అని పలువురు వక్తలు కొనియాడారు. మండల పరిధిలోని పెద కొత్తపల్లి గ్రామంలో ఒంగోలు ఎయిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో విశ్రాంత ఐటిఐ ప్రిన్సిపల్ బొమ్మల రామయ్య ప్రథమ వర్ధంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఏపీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కాకి కృపారావు అధ్యక్షత వహించారు. ప్రజానాట్య మండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేడు జిల్లాలో వందలాదిమంది సాంకేతిక విద్య ద్వారా ఉద్యోగాలు చేస్తున్నారంటే దాని వెనుక బొమ్మల రామయ్య కృషి ఎంతో ఉందన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ ఓ ప్రక్క బొమ్మల రామయ్య లాంటివారు విద్య సైన్సు ద్వారా అభివృద్ధి జరుగుతుందని నిరూపిస్తుంటే, మరోపక్క సైన్సును నమ్మని ఆర్ఎస్ఎస్, బిజెపి పాలనలో దేశం ఉండటం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమన్నారు. సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే విజయకుమార్ మాట్లాడుతూ బొమ్మలరామయ్య తనతో పాటు సమాజ

దార్శనికులు రామయ్య కు నివాళి అర్పిస్తున్న నేతలు

బాగుండాలని ఆకాంక్షించేవారని తెలిపారు. పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య మాట్లాడుతూ రామయ్య తన కుటుంబ సభ్యులను కూడా సమాజ సేవకు పాటుపడేలా ప్రోత్సహించారని తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి జిల్లాలోనే చైతన్యవంతమైన గ్రామమని తెలిపారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలో బొమ్మల రామయ్య విద్య ద్వారా తనతో పాటు తన సమాజాభివృద్ధి కోసం పాటుపడ్డారు. సిపిఐ జిల్లా నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు మాట్లాడుతూ రామయ్య చూపిన మార్గంలో ఆయన కుమారుడు రామలింగేశ్వర రావు ఎయిమ్స్ హాస్పిటల్ ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ మరింత ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్. స్వామి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రకాష్, రాష్ట్ర వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారి యాదాల అశోక్ బాబు మాట్లాడారు. అనంతరం ప్రముఖ కవి డాక్టర్ నూక తోటి రవికుమార్, సీనియర్ జర్నలిస్ట్ వై. బ్రహ్మనాయుడు, రైల్వే ఉద్యోగి పావులూరి అంజయ్య సంకలనం చేసిన దార్శనికుడు బొమ్మల రామయ్య అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జీవన్, సామాజికవేత్త మద్దులూరి ఆంజనేయులు, దుమా పీడీ సీనారెడ్డి, మత్స్యశాఖ జెడి చంద్రశేఖర్ రెడ్డి, రైల్వే ఉద్యోగి పావులూరి అంజయ్య పాల్గొన్నారు. తొలుత ప్రజా గాయకులు జయరావ్, నూక తోటి శరత్ బాబు, పావులూరి అంజయ్య బృందం ఆలపించిన అభ్యుదయ గీతాలు ప్రజలను అలరింపజేశాయి.

పేదల సంక్షేమానికి కృషి : బాచిన

ప్రజాశక్తి - సంతమాగులూరు

అభివృద్ధి, సంక్షేమ పాలన అందిస్తున్న సిఎం జగన్మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో మళ్లీ సిఎంగా గెలిపించుకోవాలని శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి కన్వీనర్ బాచిన కృష్ణ చైతన్య కోరారు. మండలంలోని మక్కెనవారి పాలెంలో 3వరోజు గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. నాడు నేడుతో బడులు, ఆసుపత్రులను రూపు రేఖలు మార్చిన సిఎం జగన్ ప్రజల హృదయాలలో నిలిచారని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ చింతా రామారావు, నాయకులు విప్పల ముసలారెడ్డి, ఒరుగంటి కోటిరెడ్డి, శ్రీనివాసరావు, గాలేయ్య, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

నూతన వధువును ఆశీర్వదిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి కృష్ణచైతన్య

వివాహ వేడుకల్లో కృష్ణచైతన్య

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

మండలంలోని గుంటుపల్లిలో పరిటాల శ్రీనివాసరావు కుమార్తె నాగలక్ష్మి వివాహ వేడుకకు శాప్ నెట్ చైర్మన్, వైసిపి ఇన్చార్జ్ బాచిన కృష్ణ చైతన్య హాజరయ్యారు. నూతన వధువును ఆశీర్వదించారు. కార్యక్రమంలో గుంటుపల్లి సర్పంచ్ మాదాల కృష్ణకుమారి, శివన్నారాయణ, చింతల పేరయ్య, షేక్ శ్రీనువలి, సొసైటీ మండల అధ్యక్షులు గుర్రం రంగారావు, మాదాల నాగేశ్వరరావు, మద్దినీడి అశోక్ బాబు, దివ్య రామాంజనేయులు, దూళిపాళ్ల బుల్లిరామయ్య పాల్గొన్నారు.

విశ్వకర్మల గుర్తింపు కార్డులను చూపుతున్న ఎంపిపి లలిత

విశ్వకర్మలకు గుర్తింపు కార్డు ఉండాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం క్రింద లబ్ది పొందటానికి ప్రతి ఒక్కరు గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని ఎంపిపి డివి లలితకుమారి సూచించారు. కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎంపిపిని కలిసి సమస్యలను గురువారం వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వకర్మలు ప్రతి ఒక్కరు గుర్తింపు కార్డులు కలిగి ఉంటే ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం క్రింద రూ.లక్ష ఋణ సదుపాయం పొందవచ్చని అన్నారు.

విజయోత్సవ ర్యాలీలో రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులు

చంద్రయాన్-3 విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - చీరాల

చంద్రుని దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 శాటిలైట్ అడుగుపెట్టిన ఆనందంతో శాస్త్రవేత్తలను అభినందిస్తూ పాపరాజుతోటలోని రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ గవిని మణి కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ అనంతరం గడియారస్తంభం సెంటర్లో కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. భారతదేశ ఖ్యాతిని పెంచిన ఇస్రో శాస్త్రవేత్తల కృషిని అభినందించారు.

అంగన్‌వాడి కేంద్రాలపై పర్యవేక్షణ లేదు : గుంటక

ప్రజాశక్తి-వెలిగండ్ల

జెడ్పి వర్క్స్ కమిటీలో గుంటక

మండలంలోని అంగన్‌వాడి కేంద్రాల నిర్వహణ చాలా అధ్వానంగా ఉంది. అంగన్‌వాడి కేంద్రాలపై పర్యవేక్షణ కరువైందని వెలిగండ్ల జడ్పిటిసి, జిల్లా జడ్పిటిసిల సంఘ అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి తెలిపారు. ఒంగోలులోని జెడ్పి కార్యాలయంలో జిల్లా పరిషత్ వర్క్స్ కమిటీలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడి కేంద్రాలలో సూపర్వైజర్లు, అంగన్‌వాడి టీచర్ల కొరత ఉన్నందువల్ల సరిగా నిర్వహించడం లేదని అన్నారు. మండలంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో వంట గదులు, డైనింగ్ హాల్స్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ హామీ ఇచ్చారు. పశ్చిమ ప్రాంతంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి పిల్లల చదువులు కాపాడాలని కోరారు. మండలంలో 10అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపుపై సానుకూలంగా స్పందించారు.

పార్టీకి ద్రోహం చేసిన వారి కోరికలు నెరవేరవు

ప్రజాశక్తి-టంగుటూరు



గృహసారథుల సమావేశంలో వరికూటి అశోక్

సొంత పార్టీలోనే ఉంటూ పార్టీకి ద్రోహం చేస్తూ పెత్తనం చేయాలనే వారి కోరికలు నెరవేరవని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. కొండపి రోడ్డులోని వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులకు ఉచిత ప్రమాద బీమా నమోదు, అవగాహన సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ కోవర్టులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, డాకా పిచ్చిరెడ్డి, సామంతుల రవికుమార్ రెడ్డి, యనమల మాధవి, పల్నాటి వెంకటేశ్వర రెడ్డి, పిల్లి తిరుపతి రెడ్డి, బెజవాడ వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి శివరామరాజు, ఉప్పలపాటి సుబ్బరాజు, తక్కెళ్లపాటి సుధాకర్, కసుకుర్తి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్‌సిసితో విద్యార్థుల్లో క్రమశిక్షణ

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్‌సిసితో విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందని ఎన్‌సిసి 22వ ఆంధ్ర బెటాలియన్ సుబేదార్ మేజర్ మనోజ్ అన్నారు. గురువారం బాపట్ల అక్బర్‌పేటలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులంలో 22వ ఆంధ్ర బెటాలియన్ ట్రూప్ కార్యాలయాన్ని ప్రారంభించారు. సభకు ట్రూప్ ప్రిన్సిపల్ భవానీదేవి అధ్యక్షత వహించారు. బాలికలు ఎన్‌సిసిలో చేరి చదువులతోపాటు దేశానికి, విద్యాసంస్థలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ భవానిదేవి, ఉమా శంకర్, ఎన్‌సిసి డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ కె పద్మజ, ఎన్సిసి చీఫ్ ఆఫీసర్ కత్తి శ్రీనివాసరావు, జెసిఒ జ్యోతిసింగ్, శివానంద్, కోటేశ్వరి, పిఈటి శాంతకుమారి, వైస్ ప్రిన్సిపాల్ ఎం కురుడ్ మేరీ, జ్ఞాన ప్రసూనాంబ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మలేరియా పట్ల ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

పర్యవేక్షిస్తున్న అధికారులు

సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యశాఖ అధికారి విజయమ్మ, ఆర్డిఓ గంధం రవీందర్ అన్నారు. గురువారం ముసుకుంటపాడు గ్రామంలో అధికారులు పర్యటించారు. గత నాలుగు రోజుల నుంచి నిర్వహిస్తున్న వైద్య శిబిరంలో వైద్య సేవలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి జరుగుతున్న సర్వేలను అధికారులు పర్యవేక్షించారు. ఓవర్ హెడ్ ట్యాంకు తాగునీటి సరఫరా, పారిశుధ్య పనుల గురించి పర్యటించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, డిఎల్పిఓ శరత్, బాపట్ల తహశీల్దార్ సుధారాణి, గ్రామీణ మంచినీటి సరఫరా అధికారి మంజూర్‌బాషా, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఒంగోలు జాతి పశువుల వేలం

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

పశుక్షేత్రంలో వేలం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని చదలవాడ పశు క్షేత్రంలో గురువారం ఒంగోలు జాతి పశువుల వేలంపాట నిర్వహించారు. ఒంగోలు జాతికి చెందిన 82పాడి ఆవులు, ఒట్టి ఆవులు, పెయ్యలు, పెయ్య దూడలు, కోడె దూడలకు వేర్వేరుగా వేలం పాట నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 61 మంది రైతులు వేలంలో పాల్గొన్నారు. మంచి జాతి లక్షణాలు గల ఒక ఒంగోలు జాతి 3 సంవత్సరాల పెయ్యను కృష్ణాజిల్లాకు చెందిన రైతు హరిప్రసాదు రూ.63వేలకు పాటలో దక్కించుకున్నారు. సంవత్సరం వయస్సు ఉన్న పెయ్యదూడను మరో రైతు రూ.45వేలకు కొనుగోలు చేశారు. తద్వారా మొత్తం 82పశువులకు వేలం నిర్వహించగా 12పశువులు మిగిలిపోయాయి. దాంతో షుమారు రూ.13లక్షలు ఆదాయం వచ్చిందని పశుక్షేత్రం ఉపసంచాలకులు డాక్టర్ బి రవి, వేలం కమిటీ చైర్మన్ డాక్టర్ వెంకట సుబ్బయ్య, ఇఒ డాక్టర్ షేక్ కాలేషా తెలిపారు. ఎక్కువ మొత్తంలో పాడి పెయ్యలను దక్కించు కోవడం హర్షనీయమని డాక్టర్ రామచంద్రారెడ్డి రైతులను అభినందించారు.

మద్యం దుకాణాలు వద్దని ఆందోళన

ప్రజాశక్తి - దొనకొండ

రాస్తారోకో చేస్తున్న మహిళలు

మండలంలోని కొచ్చెర్లకోట గ్రామంలో మద్యం బెల్టుషాపులు విపరీతంగా ఏర్పాటు చేసుకొని విచ్చలవిడిగా మద్యం విక్రయాలు చేస్తున్నారు. మందుబాబుల వలన తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు ఆందోళన చేశారు. తమ గ్రామంలో మద్యం విక్రయాలు ఆపాలంటూ మహిళలు ప్రధాన రోడ్డుపై గురువారం బైఠాయించారు. గ్రామం ప్రధాన రహదారిపై బెల్టుషాపులు వద్ద కొందరు, మరికొందరు జేబుల్లో మందు బాటిల్స్ పెట్టుకొని విక్రయాలు చేస్తున్నారు. మందుబాబులకు తాగటానికి దూరం వెళ్లాల్సిన అవసరం లేకుండా గ్రామంలోనే విచ్చలవిడిగా మద్యం దొరుకు తుండటంతో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని మహిళలు వాపోతున్నారు. ప్రధాన రహదారిపై నడవాలన్నా, రాకపోకలు జరుపుకునేందుకు, రహదారిపై నిలబడాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతుంటే తమ ఇళ్లల్లో మగవారు మద్యంకు బానిసలై ఇళ్లు, ఆరోగ్యం నాశనం చేసుకుంటున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు మద్యం బెల్ట్ షాపులను వెంటనే ఎత్తివేసేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. లేకుంటే గ్రామంలో ఘర్షణలు, గొడవలు విపరీత మయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై సైదుబాబు హుటా హుటిన వెళ్లి ఆందోళనలు చేస్తున్న మహిళల కు సర్దిచెప్పి ఆందోళన విరమింపజేశారు.

బకాయి వేతనాలు చెల్లించాలని

పారిశుధ్య కార్మికుల నిరసన

పొదిలిలో ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి-దర్శి

పారిశుధ్య కార్మికులకు (క్లాప్ మిత్రులకు) 10 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయమని, ప్రభుత్వం జీతాలు ఇచ్చినట్లు ప్రచారం చేయడం దుర్మార్గమని సిఐటియు దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు తెలిపారు. పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిటి రవిశంకర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం నెలకు రూ.10వేల వంతున ఇస్తామని జీవో తెచ్చి దానిని అమలు చేయలేదని విమర్శించారు. తొలుత ఎంపిడిఒ కార్యాలయం వద్ద 2వరోజు దీక్ష చేపట్టారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయం వద్ద నుంచి తహశీల్దారు కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్మాయిల్, దానయ్య, గంగయ్య, చలమయ్య, తిరుపతమ్మ, హనోక్, తిరుపతమ్మ, బాలగురవయ్య, కోటయ్య, ఏసు, నాంచారయ్య, రూతమ్మ, లక్ష్మీదేవి, సిఐటియు నాయకులు ఉప్పు నారాయణ, నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ కార్యదర్శి కెవి.పిచ్చయ్య పాల్గొన్నారు. **పామూరు** :పారిశుధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ ఎంపిడిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కొమలపాటి మాల్యాద్రి మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికులకు రక్షణ పనిముట్లు, యూనిఫాం, కాస్మోటిక్స్, గుర్తింపు కార్డులు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సలోమి, మోషే, శేఖర్, కొండయ్య పాల్గొన్నారు. **పొదిలి**: పారిశుధ్య పనులు చేస్తున్న క్లాప్ మిత్ర జీతాలు ఇచ్చేందుకు బటన్ నొక్కటానికి ముఖ్యమంత్రికి చేతులు రాకుంటే ఇంటికి పంపేందుకు కార్మికులు బటన్ నొక్కుతారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎపి గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే తమ ధ్యేయమని చెబుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పారిశుధ్య కార్మికులు 13 నెలలుగా జీతాలు చెల్లించకుంటే వారు జీవనం సాగించాలని ఆయన ప్రశ్నించారు. ప్రతినెలా 5వ తేదీనే జీతాలు ఇవ్వాలన్నారు. కార్మికులకు హెల్త్ అలవెన్స్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు టి.జాన్ డేవిడ్, టి.ఇశ్రాయేల్, పేరయ్య, టి.నరసయ్య, వి.సంపూర్ణ కోటయ్య పాల్గొన్నారు.

నర్సరీల్లో తనిఖీ

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని చదలవాడ గ్రామంలో రైతులు సాగు చేసిన మిర్చి నారు నర్సరీలను ఉద్యానవన శాఖ అధికారి ప్రత్యూష గురువారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ నర్సరీ యాజమానులు తప్పనిసరిగా రికార్డులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. లేకపోతే నోటీసులు అందజేస్తామన్నారు. ఆర్‌బికె సిబ్బంది. విహెచ్‌ఎ ప్రగతి, రైతులు పాల్గొన్నారు.

తెలంగాణలో సత్తా చాటిన ఆంధ్రా కుర్రాడు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

తెలంగాణలో జరిగిన పీజీ సెట్ ఫలితాల్లో ఆంధ్రా కుర్రాడు సత్తా చాటాడు. త్రిపురాంతకం మండలం గణపవరం గ్రామానికి చెందిన మండాది జశ్వంత్ రాజ్ హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన పీజీ సెట్ ఫలితాల్లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించాడు. జశ్వంత్ రాజ్ తండ్రి మండాది సాల్మన్‌రాజు బ్యాంకు మేనేజర్‌గా పని చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించడం పట్ల జశ్వంత్ రాజ్‌కు బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

జశ్వంత్

సమస్యలపై ధ్వజమెత్తిన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ప్రజాప్రతినిధులు ధ్వజమెత్తారు. ఎంపిపి నలమలపు అంజమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కండ్లగుంట గ్రామ సర్పంచి పల్లెర్ల అంజిరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో విద్యుత్ తీగలు క్రిందకు వేలాడుతూ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒమ్మెవరం గ్రామంలో విద్యుత్ స్తంభాలు విరిగి పోయిన పట్టించుకునే నాథుడే లేదని ఆగ్రామ సర్పంచి పాలపర్తి బాలకోటి ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మనబ్రోలు, వినోదరాయునిపాలెం గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కారం కావడంలేదని కోఆప్షన్ సభ్యులు అత్తిలి, సర్పంచి ఘట్టమనేని అశోక్ తెలిపారు. అనంతరం శాఖలవారీగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయమణి, తహశీల్దారు సుజన్ కుమార్, జడ్‌పిటిసి యాదల రత్నభారతి, శాలివాహన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు పేరాల చెన్నకేశవులు, లీడ్ క్యాప్ రాష్ట్ర డైరెక్టర్ కంచర్ల సుధాకర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

శ్మశానవాటికల్లో మౌళిక వసతులు కల్పించాలి

నగరాభివృద్ధి కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలోని అన్నీ శ్మశానవాటిల్లో మౌళిక వసతులు కల్పించాలని, ఆర్‌టిసి బస్టాండ్ పక్కన ఉన్న ప్రజా ప్రస్థానం శ్మశాన వాటికలో గ్యాస్ క్రిమటోరియన్ని వెంటనే ప్రారంభించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 'శ్మశాన వాటికల్లో మౌళిక వసతులు-అభివృద్ధిపై, గ్యాస్ క్రిమటోరియం ప్రారంభం' పై ఎన్‌బిజి భవన్‌లో గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు అధ్యక్షత వహించి మాట్లాడారు. నగరంలోని శ్మశాన వాటికలకు ప్రహరీలు లేవన్నారు. దహనం కోసం ప్లాట్ ఫారాలు, నీటి వసతి, కాపలా వాచ్‌మెన్‌లు లేరని తెలిపారు. ఈ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షుడు ఎవి.పుల్లారావు మాట్లాడుతూ శ్మశానవాటికల్లో ఎలక్ట్రికల్, గ్యాస్ క్రిమటోరియాలను ఏర్పాటు చేయాలన్నారు. అనాధ మృతదేహాలకు ఉచితంగా దహన సంస్కారాలు చేయాలని కోరారు. పౌర సంఘాల సమాఖ్య నగర కన్వీనర్ జి.రమేష్ మాట్లాడుతూ శ్మశాన వాటికల్లో బోర్ వెల్స్ వేయాలన్నారు. బాలాజీనగర్, ఇందిరమ్మ ఇళ్ల దగ్గర రెండు కొత్త శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఒంగోలు నగరాభివృద్ధి సమితి కార్యదర్శి ఓగిరాల రాధకృష్ణ, నగరాభివృద్ధి కమిటీ కోశాధికారి బత్తుల ముసలారెడ్డి, సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దేవత శ్రీరాములు, ఒంగోలు నగర సమితి నాయకులు వికె.రావు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అత్తింటి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్, చౌదరి, సిఐటియు నగర ఉపాధ్యక్షుడు ఎస్‌డి.హుస్సేన్, ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ నాయకులు అబ్బూరి ఆదిశేషయ్య, బత్తుల వెంకారెడ్డి, రిటైల్ మెడికల్ అసోషియేషన్ కార్యదర్శి వేమూరి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మారెళ్ల సుబ్బారావు

నిత్యావసరాల ధరలను అదుపు చేయడంలో

బిజెపి ప్రభుత్వం విఫలం : హనీఫ్

ప్రజాశక్తి-పామూరు

నిత్యావసరాల ధరలను అదుపు చేయడంలో కేంద్రంలోని బిజెపి విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ తెలిపారు. సిపిఎం మండల కమిటీ సమావేశం సయ్యద్ గౌస్‌బాషా అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ మతోన్మాద పార్టీని గద్దెదించేందుకు యువత ముందుకు రావాలన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తానని ఎన్నికలలో హామీ మోసం చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపి, బడా పెట్టుబడుదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ప్రధాన్ని నరేంద్రమోడీకి రాబోయే ఎన్నికలలో దేశవ్యాప్తంగా ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నీరుకారుస్తున్నారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈనెల 30 నుంచి సెప్టెంబరు 4 వరకూ నిర్వహిస్తున్న సమరభేరి కార్యక్రమాలు విజయవంతం చేయాలన్నారు. వచ్చే నెల 9 నుంచి 20 వరకూ జిల్లాలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో యువతీ, యువకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కె.మాల్యాద్రి, కెజశంకర్, ఖాజా సాహెబ్, మస్తాన్, మహదేవయ్య, అల్లాభక్షు, చల్లా వెంకటేశ్వర్లు, బత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

మార్కాపురంలో చంద్రయాన్ ఆకారంలో విద్యార్థులు

చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మార్కాపురం

పలు పాఠశాలల్లో చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. జడ్పి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకంతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. కమలా కాన్సెప్ట్ స్కూల్ నందు చంద్రయాన్-3 విజయోవత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు చంద్రయాన్-3 రాకెట్ ఆకృతిలో కూర్చొని, దాదాపు 100 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పుల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

శింగరాయకొండ : టంగుటూరు మండలం వల్లూరు గ్రామ సమీపంలోని రైజ్ కష్ణసాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఇస్రో చంద్రయాన్-3 విజోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. కళాశాల సెక్రెటరీ శిద్ధా హనుమంతరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గౌరవ చైర్మన్ ఇస్కాల చిన్న రంగమన్నార్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎవి. భాస్కరరావు ప్రిన్సిపాల్ కెవి. సుబ్రహ్మణ్యం, జెవి.రమేష్‌బాబు పాల్గొన్నారు.

ఎఎంసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న షేక్ షకీలా

దర్శి ఎఎంసి చైర్మన్‌గా షేక్ షకీలా

ప్రజాశక్తి-దర్శి

దర్శి ఎఎంసి చైర్మన్‌గా పట్టణానికి చెందిన అమీన్‌బాషా సతీమణి షేక్ షకీలా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎఫ్‌ఎసి కార్యదర్శి మస్తాన్‌రావు సమక్షంలో షకీలా గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పరిచయ కార్యక్రమం నిర్వహించారు. వైస్ చైర్మన్‌గా కండె గంగయ్య, డైరెక్టర్లుగా భవనం మురళీ కృష్ణారెడ్డి, చెన్నంశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నరసమ్మ, అడ్డగిరి వెంకటనారాయణ, అడుసుమల్లి రాజ్యం, చాగం రోశమ్మ, లావునూరి సుబ్బులు, రసూల్‌బాష, దాసరి ఏలియా, ముత్తిపూడి జమీమా, దేవరకొండ వెంకటేశ్వర్లు, గంజి వెంకటేశ్వరరెడ్డి, షేక్ నషీమా, పిఎసిఎస్, మార్కెటింగ్ అధికారి, ఎడిఎ, దర్శి నగర పంచాయతీ చైర్‌పర్సన్ మెంబర్లుగా ఉంటారని ఎఎంసి కార్యదర్శి మస్తాన్‌రావు తెలిపారు.

'వెలిగొండకు' నిధులివ్వాలని ఢిల్లీలో ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరతను సాకుగా చూపి నిర్మాణంలో జాప్యం చేస్తోందని, ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా విడుదల చేయాలని కోరుతూ ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోని కోల్‌కటోరా స్టేడియం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల కోసం రూ. వెయ్యి కోట్లు తక్షణమే విడుదల చేయాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం అవసరమైన నిధుల సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కె.ప్రభాకర్, బొగ్గు రామిరెడ్డి, షేక్ నబీరసూల్, టి.రంగారెడ్డి, కె.డేవిడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలతో ఉపాధి కల్పన : ఉగ్ర

ప్రజాశక్తి -కనిగిరి

వెనుకబడిన కనిగిరి ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉపాధి చూపాలనే ఉద్దేశ్యంతో మెగా జాబ్‌మేళా నిర్వహించినట్లు కనిగిరి మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌ఛార్జి, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌వి. ఎంటర్ప్రైజెస్, జనని చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో గురువారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రీ సిటీకి చెందిన 27 కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. అర్హులైన వారికి ఉద్యోగావకాశం కల్పించారు. ఈ సందర్భంగా ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ ఇంటర్వ్యూలకు హాజరైన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

జాబ్ మేళా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉగ్ర నరసింహారెడ్డి

గతంలోనూ జాబ్ మేళా నిర్వహించి 850 మందికి ఉద్యోగావకాశాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి ఎంటర్ ప్రైజస్ ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, పలు కంపెనీల ప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బత్తాయి తోటల పరిశీలన

రైతుతో మాట్లాడుతున్న ఉద్యానశాఖాధికారి శ్వేత

ప్రజాశక్తి- అర్థవీడు

నాగులవరం గ్రామంలో బత్తాయి తోటలను మండల ఉద్యాన శాఖాధికారి డి శ్వేత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ ఆకుముడత ఆశించిన ఆకుపై, తెల్లటి పొరలు వంకరగా ఏర్పడిన ఆకుల ముడతలు గజ్జి తెగులు ఎక్కువగా ఆశించి ఆకులు రాలిపోవడం గమనించినట్లు తెలిపారు. పురుగును గమనించిన వెంటనే వేప నూనె పదివేల పిపిఎం ఏ5 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి ఆకులపై పిచికారి చేయాలన్నారు సమర్థవంతమైన పురుగు నివారణ కోసం కొత్త ఇరుగురు వచ్చేటప్పుడు పురుగు మందులను పిచికారి చేయాలన్నారు. వేరు కుళ్ళు తెగులు ఆశించిన చెట్లకు భూమిలో తడి ఎక్కువైనప్పుడు వేళ్ళకు కావలసినంత గాలి లభించకపోవటం వలన వేర్లు దెబ్బతిని క్రమంగా కూలిపోతాయన్నారు. వేరు కుళ్ళుసోకిన చెట్లను తెగులు ప్రాథమిక దశలో ఉన్నప్పుడు గుర్తిస్తే చెట్లను బతికించుకునే అవకాశం ఉంటుందని సూచించారు. ప్రాథమిక దశలో ఉన్న చెట్లకు వద్ధి చేసిన ట్రైకోడెర్మాన్ చెట్లకు 10 కిలోల వంతున పాదిలో తడి ఉన్నప్పుడు వేసి కాపాడుకోవచ్చని తెలిపారు.

ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

ఓటు హక్కుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కనిగిరి ఆర్డీవో అజయ్ కుమార్ అన్నారు. సిస్టమాటిక్ ఓటర్ ఎన్రోల్మెంట్ అండ్ ఎలక్ట్రోరల్ స్టాటిస్టేషన్ (స్వీప్) కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక కేజీబీవీ, బెల్లంకొండ డిగ్రీ కళాశాల, శీలంవారిపల్లెలో కదిరి బాబురావు, వ్యవసాయ, ఉద్యానవన కళాశాలలోని విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు నిండిన వారిని గుర్తించి ఓటు హక్కు విలువను తెలియజేసి ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసినందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం డిప్యూటీ తహాశీల్దార్ జి రమేష్, స్థానిక తహాశీల్దార్ నాగుల్ మీరా, అసిస్టెంట్ స్టాటిస్టిక్స్ ఆఫీసర్ రమణారెడ్డి పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్న కదిరి బాబూరావు

వ్యసాయ కిట్లు అందజేత

ప్రజాశక్తి-దర్శి

భూసార పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయం ఎంతో మేలు అని ఎఒ బాలకృష్ణనాయక్ తెలిపారు. మండల పరిధిలోని వెంకటాచలంపల్లి రైతుభరోసా కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్‌సి రైతులకు ఎస్‌సి కార్పోరేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ కిట్లు, డ్రమ్ములు, నవధాన్యాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టరు మేరీ, విఎఎలు నాయక్, జాన్, యూనిట్ ఇన్ ఛార్జులు మోషయ్య, మురళీకృష్ణ, వేణుగోపాల్, వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి

ప్రజాశక్తి-మార్కాపురం

జన సైనికులు ఇప్పటి నుంచి ఎన్నికల పనిలో ఉండాలని జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జనసేన సభ్యత్వ కిట్లను గరువారం అందజేశారు.తొలుత జనసేన పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జనసేన కీలకం కాబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాధిక్, పట్టణ అధ్యక్షుడు డాక్టర్ ఇమామ్ సాహెబ్, మండల అధ్యక్షుడు తాటి రమేష్, తర్లుపాడు మండల అధ్యక్షుడు చేతుల శ్రీనివాసులు, నాయకులు పేరూరి రమేష్, శిరిగిరి శ్రీనివాసులు. పూజాలక్ష్మి, పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, సువర్ణ, పాల్గొన్నారు.

రూ.50 వేల చెక్కు అందజేత

ప్రజాశక్తి-దర్శి

మండల పరిధిలోని బొట్లపాలెం గ్రామానికి చెందిన దళిత మహిళలు అనూరాధ, మౌనికలకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అందజేసిన రూ. 50 వేల చెక్కును కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి పుట్లూరి కొండారెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళలు గిడుగు రుద్రరాజుకు పుట్లూరి కొండారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి, కొప్పుల సాయి, కృష్ణ పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కంభం రూరల్

కంభం పట్టణంలోని కందులాపురం సెంటర్‌లో ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, టిడిపి గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులుతో శ్రీనివాసులు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కేతం శ్రీనివాసులు, రావిపాడు మాజీ సర్పంచి కోటయ్య, మాజీ ఎంపిటిసి అనీష్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ నాయకుల హర్షం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో బీసీ భవన్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతి లభించడం పట్ల పలువురు బిసి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి కృషి ఫలితంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేయడం చేశారని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి కృషిని అభినందించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసి బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది పిఎల్‌పి.యాదవ్,బీసీ సంఘ సభ్యులు రంగస్వామి గౌడ్, నల్లబోతుల అచ్చయ్య, వెంకటేశ్వర్లు, ముంగమూరి పోలయ్య, వంకేశ్వరం శ్రీనివాస్, కె.రాజ్ కుమార్, జే.దానం, మీసాల గంగయ్య యాదవ్, అల్లం శ్రీనివాస్ యాదవ్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు, జవ్వాజి విజయ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు చిట్టేటి శ్రీనివాస్, రాంబాబు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మహాశక్తి కార్యక్రమంలో రావిపాటి సీతమ్మ

టిడిపితోనే మహిళలకు భరోసా

ప్రజాశక్తి-కొండపి

టిడిపి అధికారంలోకి వస్తేనే మహిళలకు భరోసా ,భద్రత ఉంటుందని టిడిపి రాష్ట్ర మహిళా నాయకురాలు రావిపాటి సీతమ్మ, మండల మహిళా అద్యక్షులు బొద్దులూరు ప్రసన్నలక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని రేగలగడ్డపాలెంలో మహిళలకు భవిష్యత్ గ్యారంటీ మహాశక్తి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, సురేష్, కొండపి నియోజకవర్గ పరిశీలకులు స్వాములు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిది కొర్రపాటి వసంతరావు, టిడిపి మండల అధ్యక్షుడు బి.యలమందనాయుడు, చాగంరెడ్డి నరసారెడ్డి, బత్తుల నారాయణ స్వామి, గుండపనేని రామూర్తినాయుడు, దామా మురళి, మండల మహిళా ఉపాధ్యక్షురాలు కొత్త మంగమ్మ, రవీంద్ర, చెరుకూరి రత్తమ్మ, యనమద్ని అరుణ, నలమాల జ్యోతి, మన్నెం కృష్ణవేణి, యనమద్ని వైడూర్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-కంభం రూరల్

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఇతర పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒ బి. మాల్యాద్రి మాట్లాడుతూ విలువలు, వివేకంతో పాటు విశాల దకృథం కలిగిన గురువులు మరపురాని స్ఫూర్తి ప్రధాతన్నారు. ఉపాధ్యాయులుగా వారి సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ సత్తార్, లంకా నరసింహా రావు, నారాయణరెడ్డి, సుధాకర్, విద్యాసాగర్, కరిమూన్ బీబి, షహనాజ్ పర్వీన్, తిరుపతమ్మ, రామశివమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
శుక్రవారం 25 ఆగష్టు 2023

'సెయింట్ ఆన్స్'లో నూరుశాతం సీట్లు భర్తీ

విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య భారీ కేక్ కటింగ్ చేసిన కాలేజీ సెక్రటరీ వనమ రామకృష్ణారావు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్ కళాశాలలో ఎపి ఇఎపి కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2023 కన్వీనర్ కోటాలో నూరు శాతం సీట్లు భర్తీ అయినట్లు సెక్రటరి వనమ రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతులు లక్ష్మణరావు తెలిపారు. 2001లో 3 కోర్సులు 180సీట్లతో ఫౌండర్ చైర్మన్ వనమ వెంకటేశ్వరరావుచే ప్రారంభించినట్లు తెలిపారు. ఢిల్లీ ఎఐసిటిఇ, కాకినాడ జెఎన్‌టియుతో శాశ్విత గుర్తింపు పొందినట్లు తెలిపారు. యుజిసితో 2ఎఫ్, 12బి గుర్తింపు పొందినట్లు తెలిపారు. ఎపి ప్రభుత్వంచే ఎ గ్రేడ్ గుర్తింపు పొందినట్లు తెలిపారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్‌చే శాశ్వత గుర్తింపు ఉన్నట్లు తెలిపారు. నేడు బిటెక్ 9కోర్సులతో, ఎంటెక్, ఎంబిఎ, ఎంసిఎ, పాలిటెక్నిక్ కోర్సులతోపాటు బి

విక్టరీ సింబర్ చూపుతున్న కాలేజీ సెక్రటరీ రామకృష్ణారావు

ఫార్మసి, ఎం ఫార్మసి కోర్సులతో అభివృద్ధి చెంది అటానమస్ హెరీదా సాధించినట్లు తెలిపారు. 200 ఎంబిపిఎస్ స్పీడ్ కలిగిన ఇంటర్ నెట్ సౌకర్యముతో అత్యంత ఆదునిక సదుపాయాలతో 1500కంప్యూటర్లతో కూడిన ల్యాబొరేటరీలు ఉన్నట్లు తెలిపారు. 200మందికిపైగా అధ్యపకులు అందులో మూడోవంతు పిహెచ్‌డి విద్యార్హతతో కల్గిన అధ్యాపకులు, ఐఐటి, ఎస్ఐటి విద్యాసంస్థలలో చదివిన అధ్యాపక బృంధం ఉన్నట్లు తెలిపారు. కళాశాల విద్యార్థులలో 38మంది విద్యార్థులు ప్రతిభా అవార్డులు పొంది ఎపిలో 4వ స్థానంలో నిలచినట్లు తెలిపారు. సెంటర్ ఫర్ సిఐజిఎస్, సెంటర్ ఫర్ జిఎన్ఎస్ ఇస్రో స్టడీస్‌ను కళాశాలలో 2016లో స్థాపించి స్పేస్ టెక్నాలజీలలో ఇస్రో మిషన్స్‌లో పాలు పంచుకుంటున్నట్లు తెలిపారు. రూ.2.5కోట్ల ఖర్చుతో విద్యార్థులకు 6ఆధునిక ల్యాబొరేటరీలను నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు, హెచ్ఒడి డాక్టర్ పి హరిణి, మురళి, జగదీష్ పాల్గొన్నారు.

మండవ చిత్రపటానికి గొట్టిపాటి ఘననివాళి

మండవకు గొట్టిపాటి నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని చినకొత్తపల్లి గ్రామ శ్రీనివాసనగర్‌లో మండవ వెంకట రమణయ్య దశదిన కర్మకు ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. రమణయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల వెంకట్రావు, దాస్ పాల్గొన్నారు.

చంద్రయాన్ విజయోత్సవ ర్యాలీలో జెవివి

చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - అద్దంకి

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కేర్ అండ్ క్యూర్ హెూమియో స్టోర్స్ ఆవరణలో విజయోత్సవ ర్యాలి నిర్వహించారు. జెవివి జిల్లా ఉపాధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి తంగా శ్రీనివాసరావు, హెూలీ ఫెయిత్ విద్యార్థులు,హెూమియో వైద్యులు కావూరు రఘుచంద్, డి సింగారావు, ఎస్ బాలకృష్ణ, డి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. శింగరకొండ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చంద్రయాన్ 3 విజయోత్సవ సభ నిర్వహించారు. సభలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు చిన్ని మురళీ కృష్ణ, చప్పిడి వీరయ్య, ట్రెజరర్ కొల్లా భువనేశ్వరి, గాడేపల్లి దివాకర దత్తు, డాక్టర్ ఉబ్బా దేవపాలన, పుట్టంరాజు శ్రీరామ చంద్ర మూర్తి, డివిఎం సత్యనారాయణ, సందిరెడ్డి శ్రీనివాసరావు, అళహరి హరిప్రసాద్, రామిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చోరీకి విఫలయత్నం

ప్రజాశక్తి - అద్దంకి

ఎటియంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి విఫలయత్నం చేశారు. పట్టణంలోని కలవకూరు క్రాస్ రోడ్డులో మంగళవారం అర్ధరాత్రి చోరీ ఘటన జరిగింది. ఇండియా ఏటి యంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించి విఫలమవడంతో వెనుదిరిగి వెళ్ళిపోయారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఎండిఓ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు నిరాహార దీక్ష గురువారం చేశారు. దీక్షలనుద్దేశించి సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం వసంతరావు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మారుతున్నా పంచాయతీ కార్మికుల జీవితాల్లో మార్పు రావటం లేదని అన్నారు. కరోనా సమయంలో ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా అభినందించిన సిఎం జగన్ గడిచిన నాలుగేళ్లలో కనీసం జీతం కూడా ఇవ్వడంలేదని అన్నారు. కార్మికులకు ప్రమాద రక్షణ కూడా లేదన్నారు. యూనిఫారం, సబ్బులు, నూనెలు, చెప్పులు ఇవ్వడం లేదన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని కోరారు. ప్రతి నెల 5తేదీ లోపు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టెండర్స్‌తో సంబంధం లేకుండా కార్మికులను కొనసాగించాలని

ధర్నా చేస్తున్న పంచాయితీ కార్మికులు

కోరారు. గుర్తింపు కార్డులు, పిఎఫ్‌ఎస్ఐ అమలు చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ పంచాయతీ యూనియన్ నాయకులు కె ఆంజనేయులు, ఐ చెంచయ్య, జి సురేష్, ఏ నవీను, జి సాల్మన్, నాగమ్మ, భాగ్యం, సునీత, సీతమ్మ పాల్గొన్నారు.

వేటపాలెం, చిన్నగంజాం : సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పి ఆదామ్ డిమాండ్ చేశారు. పెద్దగంజాం పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ ఇతర సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలైన ఇప్పటికీ జీవితాలు ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇంకొల్లు రూరల్ : సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. పంచాయతి కార్మీకులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రక్షణ పరికరాలు, సబ్బులు, తలసమురు, చెప్పుఉలు, పారిశుద్య పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, పంచాయతీ కార్మిక నాయకులు నల్లపు రంగారావు, శౌరి, గంగయ్య, ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

ఏలూరి అడ్డగోలు చర్యల వల్లే తాగు నీటికి కటకట

ప్రజాశక్తి - పర్చూరు

అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎంఎల్ఎ ఏలూరి సాంబ శివరావు అవినీతికి పాల్పడ్డారని వైసిపి నేతలు ఆరోపించారు. నీరు చెట్టు పేరుతో టిడిపి కార్యకర్తలు అడ్డగోలుగా చెరువులు తవ్వేశారని అన్నారు. పేదలకు ఇచ్చిన భూములను సైతం మట్టి తవ్వి గోతులు చేశారని అన్నారు. అప్పట్లో టిడిపి చేసిన అక్రమాల పుణ్యమే నేడు నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో తాగునీటికి కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. అక్రమంగా 30అడుగుల లోతు తవ్వి లక్షలు సొమ్ము చేసుకున్నారని అన్నారు. 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో కొణికి, బోడవాడ, అడుసుమల్లి గ్రామాల మధ్య

విలేకర్ల సమావేశంలో పర్చూరు వైసిపి నేతలు

వంతెనలు మంజూరు కాగా ఏలూరి అధికారానికి వచ్చిన తర్వాత నాణ్యతాలోపం పనులతో ఇప్పుడు గుంటలు పడ్డాయని అన్నారు. ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో టెంట్లు, భోజనాలు పెట్టి వైద్యఖర్చులన్నీ ఆయా హాస్పిటల్స్ వాళ్లపై వేసి ఆ ఫోటోలు విదేశాల్లో ఉన్నవారికి చూపి డబ్బు వసూలు చేస్తున్నారని విమర్శించారు. 2014లో 20800దొంగ ఓట్లు చేర్పించి 10వేల ఓట్లతో, 2019లో మరో 18వేల దొంగ ఓట్లు చేర్పించి కేవలం 1380ఓట్లతో గెలిచారని ఆరోపించారు. అధికారులను లోబర్చుకుని తన కార్యాలయం, నెట్ సెంటర్లనుండి 40వేల దొంగ ఓట్లతో రెండు సార్లు గెలిచారని అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో పఠాన్ కాలేషావలి, గడ్డం మస్తాన్‌వలి, కోట హరిప్రసాద్, తోకల కృష్ణమోహన్, పేరం సుబ్బారావు, పాలేరు వీరయ్య, కోట శ్రీనివాసరావు, ముప్పాళ్ల రాఘవయ్య, వై రామకృష్ణ, మల్ల శ్రీనివాసరావు, దండా చౌదరి, ఎన్ బలరాం, వై తిరుమలేశ్వరరావు, జి మహేష్ పాల్గొన్నారు.

బౌద్ధ స్థూపం సందర్శించిన టిడిపి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి పట్టణ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన పోరుబాట కార్యక్రమాన్ని బౌద్ధ స్థూపం వరకు నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి టి సాయిబాబా మాట్లాడారు. భట్టిప్రోలు బౌద్ధ స్థూపనికి పూర్వవైభవం తీసుకురావాలని డిమాండ్ చేశారు. టిడిపి పాలనలో పర్యాటక కేంద్రంగా విరాజిల్లిన బౌద్ధ స్థూపం నేటి పాలకుల నియలక్ష్యంతో వెల వెల పోయిందన్నారు. 2009లో అప్పటి ఎంఎల్ఎ దేవినేని మల్లిఖార్జునరావు, ఎంపీ బాల సౌరి కృషితో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెశారని అన్నారు. బౌద్ధ బిక్షవులు సందర్శించే స్థాయికి ఎడిగిందని అన్నారు. టిడిపి పాలనలో మాజీమంత్రి నక్కా

పోరుబాట కార్యక్రమంలో బౌద్ధస్థూపం వద్ద టిడిపి నేతలు

ఆనందబాబు రు.50లక్షలతో ప్రక్కనున్న చెరువులో ధ్యాన బుద్ధ మందిర నిర్మాణానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అలాగే మరో రూ.50లక్షలతో కాలువపై వంతెన నిర్మాణం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బట్టు మల్లిఖార్జునరావు, జయసిలరావు, సుందరవు, సిరాజుద్దీన్ ఉన్నారు.

పంట నష్టం అవకతవకలపై విచారణ చేస్తున్న డిడి

పంటనష్టం అవకతవకలపై విచారణ

ప్రజాశక్తి -రేపల్లె

మొక్కజొన్న పంటనష్టం నమోదులో అవకతవకలు జరిగాయని అందిన ఫిర్యాదుల మేరకు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎం విజయనిర్మల విచారణ చేశారు. మండలంలోని బేతపూడి సచివాలయంలో రైతులు, అధికారులను విచారించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 ఎప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలతో మొక్కజొన్న పంటకు కొంత మేర నష్టం వాటిల్లిందని అన్నారు. పంటనష్టం నమోదు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని చెప్పారు. ఈ క్రాఫ్ నమోదు చేసుకున్న రైతుల పంటలకు నష్టం జరిగితే నమోదు చెయ్యాలని సూచించారు. పంటనష్టం జరిగిన పొలంలో రైతుతో ఫోటోలు తీసి నష్టపరిహారం నమోదు చెయ్యాలనే నిబంధనలు ఉన్నాయని అన్నారు. నిబంధనలు పాటించ కుండా పొలం లేకున్నా, ఈక్రాపు నమోదు లేకున్నా నష్టపోయినట్లు నమోదు చేశారని, నిజంగా పంట నష్టపోయిన రైతుల పేర్లు నమోదు చెయ్యలేదనే ఫిర్యాదులు అందాయని అన్నారు. ఆ ఫిర్యాదులపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం జిల్లా వ్యవసాయ అధికారికి నివేదిస్తామని చెప్పారు. కార్యక్రమంలో చీరాల ఎడిఎ ఎఫ్రాయిం పాల్గొన్నారు.

కొనలు తుంచి నాట్లు వేయాలి

ప్రజాశక్తి - అద్దంకి

వరి నాట్లు వేయబోయే ముందు నారు కొనలు తుంచి నాటు వేసుకోవాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని కలవకూరులో గురువారం పొలం బడి కార్యక్రమంలో ఆయన రైతులకు సూచనలు ఇచ్చారు. కొనల ఆకులపై పురుగుల గుడ్లు ఉంటాయని అన్నారు. తుంచడం వల్ల గుడ్లను నాశనం చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణ విశ్లేషణ, నీటి నిల్వ సామర్థ్యం, ప్రయోగ పూర్వకంగా తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మస్తానరావు, ఏఈఒ కోటేశ్వరరావు, జినుగు జయరామి రెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - నిజాంపట్నం

వెంకటేశ్వరరావు

మండలంలోని కొత్తపాలెంలోని నక్షత్రనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు (48) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న అయన ఇటీవల లివర్ ట్రాన్సప్లాంటేషన్ ఆపరేషన్ చేయించుకున్నారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు మృతి పట్ల ఎంఈఓ-2 శేషు గోపాలం, ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పెన్నుల పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

నాగులపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విధ్యార్థినీ, విధ్యార్థులకు పరీక్ష ఫాడ్స్, పెన్నులు, పెన్సిళ్లను దాతల సహాయంతో చేతన ఫౌండేషన్ ప్రతినిధులు ఎఇఒ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. విద్యార్థులకు సహాయ పడుతున్న చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు శేషగిరిరావు, మాధవి దంపతులను విధ్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ దాతలు, ఎంఈఓ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యోగాలో శింగరాయకొండ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-శింగరాయకొండ

యోగా పోటీల్లో తమ విద్యార్థిని ప్రతిభ చూపినట్లు శింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె మహాలక్ష్మి తెలిపారు. యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒంగోలులో బాల బాలికలకు యోగా పోటీలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ పోటీల్లో శింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాల విద్యార్థిని అంకాలదేవ శ్రీతన్వి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. వచ్చే నెల కర్నూలులో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పాల్గొంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా శ్రీతన్విని ప్రధానోపాధ్యాయురాలు కె మహాలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎల్‌లావణ్య,వై శ్రీదేవి తదితరులుఅభినందించారు.

శ్రీతన్విని అభినందిస్తున్న ఉపాధ్యాయులు